## కూన గోవర్ధన్ ను సన్మానించిన ఎల్లాపు సంఘం నేతలు...



మెట్ పల్లి మార్చి 14 (వుదయం విలేఖరి) మెట్ పల్లి ఎల్లాపు సంఘం ఆధ్వర్యంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ని సన్మానించిన సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో సంఘం మాజీ అధ్యక్షులు జాజాల రాజగోపాల్ న్యాయవాదులు తుల రాజేందర్ బాస శ్రీనివాస్ నాయకులు బాస నర్సింగ రావు, తూం రాజేందర్ రావు,వెల్మల ప్రభాకర్ రావు గంట హన్మంతరావు గాదె వేంకటేశ్వర్ రావు తేలు లక్ష్మణ్ రావు వెల్మల రవీందర్ రావు తుల సత్యనారాయణ రావు అవుదరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

## డయల్ యువర్ ఆర్టీసీ డిఎం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి..



కోరుట్ల మార్చి 14 (వుదయం ప్రతినిధి) కోరుట్ల డిపో పరిధిలోని పట్టణ పరిసర గ్రామాల ప్రజలు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ తెలిపారు డిపో మేనేజర్ మనోహర్ మాట్లాడుతూ తేదీ 15 3 2025 (శనివారం) ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కావున కోరుట్ల పట్టణ పరిసర గ్రామాల ప్రజలు 8374534961 ఫోన్ నెంబర్ కి ఫోన్ చేసి సలహాలు సూచనలు సమస్యలను తెలపాలని డిపో మేనేజర్ ప్రకటనలో తెలిపారు

## అర్ధరాత్రి జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ...





జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అర్ధరాత్రి సమయంలో కోరుట్ల, మెట్ పల్లి పోలీస్ స్టేషన్‌లో ఆకస్మికంగా తనిఖీలు చేశారు

మెట్ పల్లి మార్చి 14 (వుదయం విలేఖరి ) అర్ధరాత్రి సమయంలో పోలీసులు పెట్రోలింగ్ గస్తీ పరిస్థితి ఏ విధంగా ఉందని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ పరిశీలించారు అనంతరం మెట్ పల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఆకస్మికంగా తనిఖీ చేశారు జీడీ బుక్‌ను పరిశీలించారు ఆ సమయంలో స్టేషన్‌లో ఉన్న సిబ్బంది వివరాలు విధులను అడిగి తెలుసుకున్నారు రాత్రి డ్యూటీ వివరాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు

## లక్ష్మీ నర్సింహా స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మనోహర్ రెడ్డి



కోరుట్ల మార్చి 14 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం గంభీర్ పూర్ గ్రామంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీ నర్సింహా స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏనుగు మనోహర్ రెడ్డి తో పాటు నాయకులు రమేష్ గౌడ్ జవ్వాజి శ్రీనివాస్ పోతు శేఖర్ సాయన్నా శీలం మోహన్ రెడ్డి కాల్వ సత్యనారాయణ రంగు తిరుపతి శ్రీనివాస్ రెడ్డి జలంధర్ గౌడ్ దేవరాజు మహేష్ భగవాన్ అనిల్ రవి తదితరులు పాల్గొన్నారు

## కామ దహనం...



కోరుట్ల మార్చి 14 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో ఆదర్శనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కామ దహన వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక అర్చకులు మగ్రిపెల్లి రంగాచార్య శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి కామ దహన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో ఆదర్శనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ముత్యాల గంగాధర్ ప్రధాన కార్యదర్శి రాఘవులు ఆర్థిక కార్యదర్శి చేన్న శ్రీనివాస్ కాలనీవాసులు యువకులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి తాజా మాజీ సర్పంచ్ సాయం

యాదాద్రి భువనగిరి/రాజాపేట మార్చి 14 వుదయం ప్రతినిధి:

రాజాపేట మండలం సింగారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ కర్ల కర్ణాకర్ రెడ్డి వడదెబ్బకు మృతి చెందిన ఉపాధి కూలీ బొల్లారం నర్సమ్మ కుటుంబానికి శుక్రవారం 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కరుణాకర్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

## వెంకటేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మనోహర్ రెడ్డి



కోరుట్ల మార్చి 14 (వుదయం ప్రతినిధి) భీమవరం మండలం గోవిందారం గ్రామంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు వేములవాడ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ స్వామివారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏనుగు మనోహర్ రెడ్డి తో పాటు మాజీ జెడ్పిటిసి సభ్యురాలు పూర్ణిమ ప్రభాకర్ మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు గంగం స్వరూప చిటి దిలీప్ రావు సురేష్ రావు మాజీ ఎంపిటిసిలు రవి గౌడ్ రమేష్ గౌడ్ తిరుమల దేవయ్య సత్యం రవి నారాయణ రాజు సంజీవ్ శ్రీనివాస్ రెడ్డి జరేందర్ గౌడ్ మహేష్ దేవరాజ్ భగవాన్ తదితరులు పాల్గొన్నారు

## పశువైద్యశాల ఆకస్మిక తనిఖీ

మిర్యాలగూడ, మార్చి14(వుదయం ప్రతినిధి): పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్ జివి రమేష్ మాడుగులపల్లి పశువైద్యశాలను శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఆకస్మిక తనిఖీలో భాగంగా 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమం గురించి రిజిస్టర్లను, హాస్పిటల్ కి వచ్చే పశువుల సమాచారాన్ని గురించి, మెడిసిన్స్, పశువైద్యశాలను తనిఖీ చేశారు.

## సీనియర్ సిటీజన్స్ హోలీ సమ్మేళనం...



జగిత్యాల మార్చి 14 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ అండ్ తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్స్ జగిత్యాల జిల్లా శాఖల ఆధ్వర్యంలో హోలీ పండుగ సందర్భంగా సీనియర్ సిటీజన్స్ పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు ఘనంగా హోలీ సమ్మేళనం నిర్వహించారు ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత ల ఆర్డీవో పి మధుసూదన్ లను కలిసి వారికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం సీనియర్ సిటీజన్స్ కార్యాలయ ఆవరణలో హోలీ సమ్మేళనం నిర్వహించారు ఈసందర్భంగా సీనియర్ సిటీజన్స్ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ సామాజిక అంతరాలకు అతీతంగా వయో భేదం లేకుండా అందరూ కలిసి చేసుకునే సామూహిక వేడుక హోలీ పండుగ అని అన్నారు సాధారణ రోజుల్లో ఆర్థిక స్థాయిలు హోదాల వల్ల కలవని వారు కూడా కుల మతాల కతీతంగా హోలీ రోజున కలిసిపోతారని పేర్కొన్నారు ఈకార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం పెన్షనర్స్ జిల్లా సహాయ అధ్యక్షులు పి హన్మంత్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు ఎండి యాకూబ్ సీనియర్ సిటీజన్స్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల అశోక్ రావు కే సత్యనారాయణ పెన్షనర్స్ సీనియర్ సిటీజన్స్ నాయకులు దేవేందర్ రావు నారాయణ కండ్లే గంగాధర్ దుబ్బేశం పబ్బా శివానందం రాజ్ మోహన్ లక్ష్మీనారాయణ ఒజ్జల బుచ్చిరెడ్డి సౌడాల కమలాకర్ వెల్ముల ప్రభాకర్ రావు స్వామి దేవా రెడ్డి ఎండి యాకూబ్ కస్తూరి శ్రీమంజరి విజయలక్ష్మి జలజ బైరి రాధ తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా శ్రీ యోగా లక్ష్మీ నృసింహుని డోలోత్సవం తెప్పోత్సవం

- కొనేటిలో హంస వాహనం పై శ్రీ లక్ష్మీ నృసింహుడు
- సర్వాంగ సుందరుడై భోగ మంటపంలోని ఊయలలోస్వామివారు
- బహ్మపుష్కరినిలో పోటెత్తిన అశేష భక్తజనం
- లక్ష్మీ నరసింహ స్వామి గోవిందా గోవిందా అంటూ మార్మోగిన బ్రహ్మ పుష్కరిణీ
- పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి. లక్ష్మణ్





ధర్మపురి మార్చి 14 (వుదయం విలేకరి):శ్రీలక్ష్మి నరసింహుని బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు ప్రాతః కాలం నుండే గోదావరి లో స్నానమాచరించి శ్రీలక్ష్మీ నృసింహుని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈఓ సంకటాల.శ్రీనివాస్,దేవస్థానం చైర్మెన్ జక్కు.రవీందర్ ఆధ్వర్యం లో మధ్యాహ్నం రైస్ మిల్లర్స్, వర్తక,వ్యాపార, స్వచ్ఛంద సంస్థలు,దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో వేలాదిగా భక్తులు పాల్గొని అన్నదానం స్వీకరించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం సాయంత్రం బ్రహ్మ పుష్కరిణి లో నిర్వహించిన డోలోత్సవం, తెప్పోత్సవం వైభవోపేతంగా నిర్వహించారు . ప్రతీ ఏటా నిర్వహించే డోలోత్సవం, తెప్పోత్సవం సందర్భంగా హంసవహనాన్ని,భోగ మంటపాన్ని రంగు రంగుల పూలతో, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరిం చారు.ఈ సందర్భంగా యోగా శ్రీలక్ష్మీ నారసింహ స్వామివారిని యజ్ఞ చార్యులు పురుషోతమా చార్యులు నేతృత్వంలో ముఖ్య అర్చకులు నంబి.శ్రీనివాస చార్యులు ఉపప్రధాన అర్చకులునెరెళ్ల. శ్రీనివాసచార్యులు,వేద పండితులు బొజ్జా.రమేష్ శర్మ,ముత్యాల. శర్మ,పాలేపు. ప్రవీణ్ కుమార్ శర్మ అర్చకులు సముద్రాల.వంశీ,నెరెళ్ల. వంశీ, నెరెళ్ల.విజయ్,చక్రపాణి కిరణ్, ఒద్దిపర్తి. కార్తిక్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సర్వాంగ సుందరుడై ఆలయం నుండి స్వామివారు పల్లకి సేవలో మంగళ వాయిద్యాలతో ,ఆటపాటలతో, మహిళల కోలాటలతో ఊరేగిం పుగా రాగా భక్తుల జయజయ ద్వానాల మధ్య తీసుకుని వచ్చి హంస వాహనం పై ఆశీనులను చేసి తెప్పోత్సవం నిర్వహించారు. అనంతరం హంస వాహనంపై బ్రహ్మ పుష్కరిణి లో ఐదు మార్లు విహారం చేస్తూ భక్తులకు దర్శనమి చ్చారు. అనంతరం స్వామివారిని భోగ మంటపంలోని ఊయలలో ఆశీనులను చేయగా అర్చకులు స్వామివారి డోలోత్సవం



నిర్వహించారు.సుదూర ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకు న్నారు.ఈఓ సంకటల. శ్రీనివాస్,దేవస్థానం చైర్మన్,ధర్మకర్తల మండలి సభ్యులు అధికారులు, ప్రజాప్రతి నిధులు, మున్సిపల్ పక్షాన బ్రహ్మోస్తవాల ఏర్పాట్లను సక్రమంగా నిర్వర్తిస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా భోజన వసతితో పాటు,ఉ ండడానికి ఏర్పాట్లను చేశారు.భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్పీ అశోక్ కుమార్ నేతృత్వంలో డిఎస్పీ రఘుచందర్ ఆధ్వర్యంలో సిఐ రాం నరసింహారెడ్డి,ఎస్ఐ లు ఉదయ్ కుమార్, శ్రీధర్ రెడ్డి, సతీష్, సందీప్ లు బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ





విప్ అడ్లూరి.లక్ష్మణ్ పాల్గొని స్వామి వారిని దర్శిం చుకున్నారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ శ్రీలక్ష్మీనరసింహుడిని దర్శించుకో వడం సంతోషంగా ఉందని, స్వామివారి కరుణ,కటాక్షాలు ప్రజలందరిపై వుండాలని స్వామివారిని వేడుకున్నాన్నామని, బ్రహ్మోత్సవాల్లో భాగంగా బ్రహ్మ పుష్కరిణిలో నిర్వహించిన యోగ నరసింహుడి తెప్పోత్సవం, డోలోత్సవంలో ,ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాబోయే రోజుల్లో ధర్మపురి క్షేత్రాన్ని సిఎం రేవంత్ రెడ్డి చొరవతో అభివృద్ధి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్ర మంలో , సంగనభట్ల. దినేష్,శ్రీకాంత్ రెడ్డి,బాధినేని. రాజేందర్, వేముల.రాజేష్,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తహశీల్దార్ కృష్ణ చైతన్య,
దేవస్థానం సూపరిండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అల్వాల్ శ్రీనివాస్,అర్చకులు,సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నర్సింహ స్వామి జాతర మహోత్సవం



కోరుట్ల మార్చి 14 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం ఇప్పపెల్లి గ్రామంలో శుక్రవారం శ్రీ లక్ష్మీనర్సింహస్వామి జాతర మహోత్సవం నిర్వహించారు కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు కథలాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోలీస్ శిరీష హరిప్రసాద్ రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్ ఎండి మొయినోద్దీన్ గ్రామ కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్ చారి గండి రాజేశం ప్రశాంత్ మల్యాల నరేందర్ గ్రామ పెద్దలతో కలిసి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు

## అంబరాన్ని అంటిన హోలీ పండుగ సంబరాలు

పటాన్‌చెరు, మార్చి 14(ఎ.ఎం.ఎస్): హోలీ పండుగ సందర్భంగా శుక్రవారం సిద్దిపేట పట్టణంలో హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా సిద్దిపేట మున్సిపల్ చైర్పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు దంపతులు సంబరాలలో పాల్గొని మాట్లాడుతూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావుకి, పట్టణ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బర్ల మల్లికార్జున్, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, మహిళ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయంలో డోలోత్సవం



కోరుట్ల మార్చి 14 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని డోలొత్సవం నిర్వహించారు

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

హుజూర్‌నగర్, మార్చి 14(ఎ.ఎం.ఎస్): నేరేడుచర్ల పట్టణంలో శుక్రవారం, శనివారం రెండు రోజులపాటు సాయంత్రం నాలుగు గంటల నుంచి 6 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏఈ పందిరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 33 కెవి గరిడేపల్లి ఫీడర్ లో మరమ్మతులతో పాటు జాన్ పహాడ్ రోడ్డులో స్తంభాల మార్పిడి ఒక విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు.

## నవీపేట్ లో హోలీ సంబరాలు

నిజామాబాద్ అర్బన్, మార్చి 14(ఎ.ఎం.ఎస్): నవీపేట్ మండలంలో హోలీ పండుగను పురస్కరించుకొని పిల్లలు, యువతీ యువకులు కుటుంబ సభ్యులతో కలిసి రంగులు చల్లుకుంటూ శుక్రవారం హోలీ సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. హోలీ సంబరాలలో మిత్రులంతా కలిసి కేరింతలతో రంగులు చల్లుకుంటూ పండగ శుభాకాంక్షలు చెబుతూ ఘనంగా నిర్వహించుకున్నారు. దీంతో మండల కేంద్రంలో రంగుల మయంగా మారింది.

## కరీంనగర్, ఎంపీ కార్యాలయంలో హోలీ సంబరాలు



కరీంనగర్, మార్చి14(వుదయం ప్రతినిధి) కరీంనగర్ జిల్లా కేంద్రంలోని జ్యోతినగర్ లో గల ఎంపీ కార్యాలయం వద్ద హోలీ వేడుకల్లో పాల్గొన్న కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

## దాసాంజనేయ వైశ్య ఫ్యామిలీ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు

సిద్దిపేట, మార్చి14(వుదయం ప్రతినిధి): సిద్దిపేట పాతగంజ్ శ్రీ దాసాంజనేయ ఆర్యవైశ్య ఫ్యామిలీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు కుటుంబ సభ్యుల సమేతంగా సుమారు 200 మంది సభ్యులు హోలీ సంబరాల్లో పాల్గొని ఒకరికి ఒకరు రంగులు పూసుకొని హోలీ శుభాకాంక్షలు తెలుపుకోవడం అయినది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అయితరత్నాకర్, కార్యదర్శి పబ్బా ఆంజనేయులు, కోశాధికారి మురంశెట్టి వెంకటేశం మరియు సభ్యులు పాల్గొన్నారు.

